క్లుప్తంగా

రేపు ఇంటర్వ్యూలు

ఉప్పునుంతల: మండలంలో మైనారిటీ రుణాలకోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు గురువారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తునట్లు ఎంపీడీఓ లక్ష్మణ్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండ కేంద్రంలోని రైతువేదికలో 3వ తేదీ ఉదయం 11 గంటలకు అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని ఎంపీడీఓ కోరారు.

పారిశుద్ధ్యానికి ప్రాధాన్యం

తాడూరు: పారిశుద్ధ్యానికి ప్రాధాన్యం ఇస్తున్నామని వైస్ ఎంపీపీ శివలీల, సర్పంచ్ రామలక్ష్మమ్మ అన్నారు. మంగళవారం మండలంలోని గోవిందాయిపల్లిలో అండర్ డ్రెయినేజీ నిర్మాణ పనులకు వారు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అండర్ డ్రెయినేజీ, సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.15 లక్షలు మంజూరయ్యాయన్నారు. కార్యక్రమంలో బద్రీ, కుమార్, మల్లేష్, శేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

బోధనపై ప్రత్యేక శ్రద్ధ

తాడూరు: పాఠ్యాంశాల బోధనపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి తిరుపతయ్య అన్నారు. మంగళవారం మండలంలోని జెడ్పీహెచ్ఎస్ మేడిపూర్‌లో ఎఫ్ఎల్ఎన్ శిక్షణలో నేర్చుకున్న విషయాలపై ఉపాధ్యాయులతో చర్చించారు. అనంతరం పాఠ్య పుస్తకాలతో పాటు, పాఠ్య ప్రణాళిక పుస్తకాలు, వర్క్ బుక్‌లకు సంబంధించిన శిక్షణ ప్రతి ఉపాధ్యాయుడు వివరాలతో తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు, శ్రీనివాస్‌రెడ్డి తో పాటు ఉపాధ్యాయులు అమరేందర్‌రెడ్డి, రామన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

తాడూరు: మండలంలోని చర్ల ఇటిక్యాలలో అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఎంపీడీఓ గంగమోహన్ ఆకస్మికంగా సందర్శించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, నిర్వాహకులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రంలో ఆట వస్తువులను, గుడ్లు, బాలామృతం ప్యాకెట్లను చిన్నారులకు అందజేశారు. కార్యక్రమంలో ఆశా, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

వాల్ పోస్టర్లు విడుదల

పెద్దకొత్తపల్లి: ఈ నెల 6వ తేదీన కొల్లాపూర్‌లో బీఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించే వాల్మీకి ఆత్మగౌరవ సభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను మంగళవారం చెన్నపురావుపల్లిలో మండల అధ్యక్షుడు విష్ణు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య అతిథిగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ హాజరవుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు

కల్వకుర్తి టౌన్: ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని రోడ్డు నిర్మాణ కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులు తెలిపారు. మంగళవారం పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తాలో డివైడర్ల ఏర్పాటులో భాగంగా ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల మళ్లింపునకు వీలుగా కొలతలు వేశారు. త్వరలోనే పనులను పూర్తిచేస్తామని, చౌరస్తాలోనూ మహబూబ్‌నగర్ చౌరస్తా మాదిరిగా ఐల్యాండ్ నిర్మాణం చేపడతామని వారు తెలిపారు. అందరు సహకరించాలని కోరారు.

డీటీఎఫ్ సభ్యత్వ నమోదు

లింగాల: మండలంలోని దత్తారంతో పాటు పలు పాఠశాలల్లో మంగళవారం డీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు జె.మోతిరాం, డి.తిర్పతయ్య సభ్యత్వ నమోదు చేపట్టారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో అక్టోబర్‌లో నిర్వహించే 5వ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో నిరంజన్, నరసింహులు, ఎస్.మోతిరాం, శంకర్, యాదగిరి, ప్రభాకర్‌రావు పాల్గొన్నారు.

రాంరెడ్డిపల్లి వాసికి డాక్టరేట్



తెలకపల్లి: మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కడుకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి హైదరాబాద్‌లో ఈస్ట్ మారేడుపల్లిలో ప్రభుత్వ అంధుల పాఠశాలలో ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తున్నాడు. దృష్టిలోపం కలిగిన పిల్లల ఉపాధి కల్పనలో సాంకేతికత పాత్ర అనే అంశంపై పరిశోధన చేశారు. ఈ పరిశోధనకు గాను రాజస్తాన్ రాష్ట్రంలోని కోటా రాజస్తాన్ కెరియర్ పాయింట్ విశ్వవిద్యాలయం గుర్తించి డాక్టరేట్ ప్రకటించింది. దీంతో మంగళవారం విద్యావిభాగాధిపతి చేతుల మీదుగా పీహెచ్‌డీ డాక్టరేట్ పట్టాను శ్రీనివాస్ రెడ్డి అందుకున్నారు.

కొనసాగుతున్న కార్మికుల సమ్మె

సాక్షి, నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం నాటికి 27వ రోజుకు చేరుకుంది. నాగర్‌కర్నూల్‌లో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పొదిల రామయ్య కార్మికులకు మద్దతు తెలిపారు. తెలకపల్లిలో కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. కల్వకుర్తి, తాడూరులో వంటావార్పు చేశారు.

ఆర్టీసీ విలీనం చారిత్రాత్మకం



ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటున్న ప్రభుత్వ విప్ బాలరాజు, ఆర్టీసీ ఉద్యోగులు



కొల్లాపూర్ ఆర్టీసీ డిపోలో..



కల్వకుర్తిలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మొగులయ్య, ఆర్టీసీ ఉద్యోగులు

అచ్చంపేట రూరల్: ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం చారిత్రాత్మకమని ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన సందర్భంగా మంగళవారం అచ్చంపేట ఆర్టీసీ డిపో ఎదుట సీఎం కేసీఆర్ చిత్రపటానికి ఎమ్మెల్యే బాలరాజు ఆర్టీసీ ఉద్యోగులతో కలిసి పాలాభిషేకం చేశారు. మిఠాయిలు పంచుకొని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం డిపో నుంచి ప్రభుత్వ విప్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు మనోహర్, మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్, వైస్ చైర్ పర్సన్ శైలజారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అరుణతో పాటు ఆర్టీసీ డీఎం రాజశేఖర్, ఉద్యోగులు బస్సులో పోలిశెట్టిపల్లి స్టేజీ వరకు ప్రయాణించారు. అక్కడి నుంచి పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా వరకు చేరుకొని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు రాజేశ్వర్‌రెడ్డి, లోక్యానాయక్, అమీనోద్దిన్, ఆర్టీసీ డీఎం రాజశేఖర్, ఉద్యోగులు చంద్రయ్య, జీఆర్ రెడ్డి, ఇందిరమ్మ, గోపాల్‌నాయక్, రమేష్ పాల్గొన్నారు.

రైతులు దళారులను నమ్మొద్దు

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వ విప్ బాలరాజు అన్నారు. పీఏసీఎస్ కార్యాలయం వద్ద ఎరువుల కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. మండలంలోని పల్కపల్లిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

పాలనాదక్షుడు కేసీఆర్

కల్వకుర్తి టౌన్: పాలనాదక్షుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని ప్రజా గాయకుడు, కిన్నెర మొగులయ్య అన్నారు. మంగళవారం కల్వకుర్తి డిపోలో ఆయన ఆర్టీసీ ఉద్యోగులతో కలిసి సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం డిపో మేనేజర్ శ్రీకాంత్‌తో పాటుగా ఉద్యోగులు మొగులయ్యను సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌గౌడ్, వైస్ ఎంపీపీ గోవర్ధన్ ఉన్నారు.

కందనూలు: ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతో వేలాది మంది కార్మికులకు ప్రయోజనంగా ఉంటుందని పద్మశ్రీ మొగిలయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో మేనేజర్ దేవరాజు, కార్మికులతో కలిసి సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కిన్నెర మొగులయ్య పాటల ద్వారా ఆర్టీసీ గురించి వివరించారు. కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కొల్లాపూర్: పట్టణంలోని ఆర్టీసీ డిపోలో కార్మికులు సంబరాలు నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి వారు పాలాభిషేకం చేశారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడాన్ని స్వాగతిస్తూ వారు సంబరాలు చేపట్టారు. కార్మికులకు మిఠాయిలు పంచిపెట్టారు. డీఎం రాజేశ్వర్, ఏఎంఎఫ్ రంజిత్‌కుమార్, నజీరుద్దీన్, ప్రవీణ్‌కుమార్, రామకృష్ణ, ఖాజా, రామయ్యయాదవ్, మురళి ఉన్నారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



కల్వకుర్తిలో ర్యాలీ నిర్వహిస్తున్న ఆర్యవైశ్యులు

కల్వకుర్తి రూరల్: ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకుడు, తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవాలయం నుంచి పట్టణం పురవీధుల గుండా ఆర్డీఓ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు బి రామకృష్ణ మాట్లాడారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు రూ.5 కోట్లు కేటాయించాలన్నారు. దశల వారిగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ నెల 7న కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తామని పేర్కొన్నారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం అందజేశారు. కొండూరు గోవర్ధన్, గంప వెంకటేష్, జూలూరి రమేశ్ బాబు, కండె హరి ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్, బాచేపల్లి శ్రీనివాసులు, శేఖర్, గంప శ్రీనివాస్, ఎంపీటీసీ గోపాల్ పాల్గొన్నారు.

చారకొండ: ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధనకు ఆర్యవైశ్యులు ముందుకు రావాలని మండల అధ్యక్షుడు విడియాల శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మండల కేంద్రం నుంచి కల్వకుర్తి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశులు అంజయ్య, రమేష్, నర్సింహ, శ్రీనివాసులు, వికాస్, అశోక్, వినోద్, శ్యాంసుందర్, శంకర్ దుగ్గి శ్రీను, వెంకటేశ్వర్లు, కర్ణాకర్ తదితరులు ఉన్నారు.

పశువుల వ్యాధులపై జాగ్రత్తలు తప్పనిసరి

వెల్దండ: పశువుల వ్యాధులపై కాపరులు జాగ్రత్తలు తీసుకోవాలని పశు వైద్యాధికారి శ్యామ్‌సుందర్ అన్నారు. మంగళవారం మండలంలోని అజిలాపూర్‌లో పశువులకు గాలికుంటు నివారణ టీకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్యామ్‌సుందర్ మాట్లాడుతూ గాలికుంటు, లంపీస్కిన్ తదితర వ్యాధులు రాకుండా టీకాలు వేయించాలని సూచించారు. మొత్తం 612 పశువులకు, 385 గేదెలకు మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కాలేలక్ష్మమ్మ, ఎంపీటీసీ లక్ష్మమ్మ, సిబ్బంది నరేష్ రెడ్డి, నర్సింహ, మొగులయ్య, బాలు తదితరులు ఉన్నారు.



అజిలాపూర్‌లో టీకాలు వేస్తున్న పశువైద్యాధికారి

కొల్లాపూర్: పట్టణంలోని 10వ వార్డులో పశువులకు వెటర్నరీ సిబ్బంది గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రహీంపాషా, గోపాలమిత్రలు ఖదీర్‌పాషా, బస్వరాజు చైతన్య తదితరులు ఉన్నారు.

వాహన పరీక్ష కేంద్రం పరిశీలన

నాగర్‌కర్నూల్: ఎంజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ శిబిరానికి సంబంధించి ఎమ్మెల్యే మర్రిజనార్దన్‌రెడ్డి సూచన మేరకు మంగళవారం మల్కాపూర్ గేట్ వద్ద ఉన్న డీటీఓ కార్యాలయంలో స్లాట్‌బుకింగ్, వాహన పరీక్షా కేంద్రాన్ని ట్రస్ట్ డైరెక్టర్ జక్కా రఘునందన్‌రెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో డీటీఓ ఎర్రిస్వామి, జెడ్పీటీసీ శ్రీశైలం, పార్టీ నాయకులు ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సామూహిక వ్రతాలు

కందనూలు: జిల్లా కేంద్రంలోని సీతారామ స్వామి దేవాలయంలో సత్యనారాయణ స్వామి వ్రతాన్ని మంగళవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అదేవిధంగా హనుమాన్, శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు. సాయంత్రం నిత్య విష్ణుసహస్రనామ పారాయణ కమిటీ సభ్యులు, సాయి భక్తులు భక్తిగీతాలను ఆలపించారు. అర్థం రవీందర్, గొల్ల రాములు, మల్లేష్, వల్వ శ్రీనివాసులు, పాల్గొన్నారు.

రికార్డు నమోదు తప్పనిసరి

వెల్దండ: గ్రామ పంచాయతీలలో చేస్తున్న అభివృద్ధి పనుల వివరాలను రికార్డుల్లో తప్పనిసరిగా నమోదు చేయాలని ఎంపీడీఓ శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని చెదురుపల్లి, పోషమ్మతండా, అజిలాపూర్, కుందారం తండా తదితర గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా డంపింగ్‌యార్డు, శ్మశనవాటిక, క్రీడామైదానాలను పరిశీలించారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. ఈసీ దేవేందర్‌గౌడ్, కార్యదర్శులు సురేందర్‌రెడ్డి, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

ఈవీఎంలపై అవగాహన



అచ్చంపేట రూరల్: ప్రతి ఒక్క ఓటరుకు ఈవీఎంలపై అవగాహన కల్పిస్తున్నామని తహసీల్దార్ కృష్ణయ్య అన్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద కార్యాలయానికి వచ్చిన ప్రజలకు ఈవీఎంలపై అవగాహన కల్పించారు. ప్రచార రథం ద్వారా గ్రామాల్లో అవగాహన కల్పిస్తామన్నారు.

డ్రమ్ సీడర్ పద్ధతిపై అవగాహన



కొల్లాపూర్ రూరల్: డ్రమ్ సీడర్ పద్ధతిలో వరి సాగు చేస్తే ఖర్చుతో పాటు సమయం ఆదా అవుతుందని ఏఓ నాగరాజు అన్నారు. మంగళవారం మండలంలోని నరసింహ్మాపురంలో రైతులకు అవగాహన కల్పించారు. తెగుళ్లు సోకే అవకాశం తక్కువగా ఉంటుందని, పంట 12-14 రోజులు ముందుగానే కోతకు వస్తుందని వివరించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య

బిజినేపల్లి: ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందుతుందని ఇన్‌చార్జ్ ఎంపీడీవో కృష్ణయ్య అన్నారు. మంగళవారం మండలంలోని కారుకొండ ప్రాథమికోన్నత పాఠశాలలలో మధ్యాహ్న భోజనం పరిశీలించారు. సర్పంచ్ శ్రీశైలం, ఉప సర్పంచ్ తిరుపతిరెడ్డి, హెచ్ఎం రామకృష్ణ, చైతన్య, భాగ్యలక్ష్మి, లావణ్య, కవిత, సంధ్య పాల్గొన్నారు.

ఎస్ఐని సస్పెండ్ చేయాలి

కోడేరు: మండలంలోని మైలారం గ్రామానికి చెందిన దళిత సర్పంచ్ మశన్నపై అకారణంగా చేయిచేసుకున్న ఎస్ఐ శేఖర్‌రెడ్డిని సస్పెండ్ చేయాలని పూలే అంబేడ్కర్ కమిటీ మండల అధ్యక్షుడు మిద్దె రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ విషయమై బుధవారం మండల కేంద్రంలోని దళిత, బహుజన సంఘాల ఆధ్వర్యంలో వివిధ కుల సంఘాల వారు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తునట్లు పేర్కొన్నారు.

సీఐకి సన్మానం

వెల్దండ: ఇటీవల సీఐగా బాధ్యతలు చేపట్టిన సోమనర్సయ్యను మంగళవారం ముదిరాజ్ సంఘం నాయకులు సన్మానించారు. మల్లేష్‌ముదిరాజ్ నాయకులు కృష్ణ, శ్రీనివాస్, చంద్రయ్య, దేవేందర్, శ్రీశైలం, శేఖర్, గోపాల్, శ్రీను, మల్లేష్, రమేష్ తదితరులు ఉన్నారు.

రేపు సమావేశం

అమ్రాబాద్: మండల కేంద్రలోని ఫంక్షన్ హాల్‌లో గురువారం మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తునట్లు ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రాజ్‌గోపాల్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.

దళితబంధులో మాలలకు అన్యాయం

మన్ననూర్: దళితబంధు పథకం అమలులో మాలలకు అన్యాయం చేస్తున్నారని మాల మహానాడు జిల్లా నాయకుడు మద్దెల దివాకర్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దళితబంధు పంపిణీలో 80 శాతం ఎమ్మెల్యే సామాజిక వర్గమైన మాదిగ కులస్తులకే ఇచ్చారని పేర్కొన్నారు. రెండో విడతలోనైనా మాలలకు న్యాయం చేయాలని కోరారు. మాలలను ఎమ్మెల్యే చిన్నచూపు చూడటం తగదన్నారు.

ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు కల్పించాలి

అచ్చంపేట రూరల్: ప్రైవేటు రంగంలో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అనీల్‌కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథిగృహం ఆవరణలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా బీసీ కుల గణన చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఈనెల 7న తిరుపతిలో నిర్వహించే అఖిల భారత జాతీయ ఓబీసీ మహాసభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. శ్రీనివాస్, మహేష్, వేద వ్యాస్, రవి, శివప్రసాద్, మల్లేష్ పాల్గొన్నారు.

గృహలక్ష్మిలో ప్రాధాన్యం కల్పించాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: గృహలక్ష్మి పథకంలో లబ్ధిదారుల ఎంపికలో వికలాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆ సంఘం నాయకుడు పుల్జాల బాలీశ్వర్ ప్రభుత్వాన్ని మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఐదు శాతం కేటాయించాలని పేర్కొన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం



బొల్గట్‌పల్లిలో మాట్లాడుతున్న సీడీపీఓ

అచ్చంపేట రూరల్: తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని సీడీపీఓ దమయంతి అన్నారు. మంగళవారం మండలంలోని బొల్గట్‌పల్లి, సిద్దాపూర్ అంగన్‌వాడీ సెంటర్లలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. తల్లిపాల ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు రాజేంద్ర, రాధిక, ప్రదీప్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

కోడేరు: మండలంలోని ఎత్తంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సాయిని వరలక్ష్మి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శోభరాణి గర్భిణులకు తల్లిపాలపై అవగాహన కల్పించారు.

వెల్దండ: పుట్టిన పిల్లలకు గంటలోపు ముర్రుపాలు తాగించాలని దీంతో బిడ్డకు వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీమతమ్మ అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు చెర్కూర్, పెద్దాపూర్ మూడు క్లస్టర్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా బాలింతలకు, గర్భిణులకు తల్లిపాలపై అవగాహన కల్పించారు. అనంతరం బాలింతలకు బాలామృతంను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు అశ్విని, శంకరమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు తదితరులు ఉన్నారు.

బల్మూర్: తల్లిపాలు శిశువుకు అమృతంతో సమానమని సీడీపీఓ లక్ష్మి అన్నారు. మండలంలోని మహాదేవ్‌పూర్ సెక్టర్‌లోని పోలిశెట్టిపల్లిలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలను ప్రారంభించారు. కార్యక్రమంలో కార్యదర్శి ధన్‌రాజ్, సూపర్‌వైజర్ నిర్మల, అంగన్‌వాడీ టీచర్లు బాలమణి, నాగుబాయ్, గర్భిణిలు, బాలింతలు పాల్గొన్నారు.

అమ్రాబాద్: మండల కేంద్రమైన పదరతో పాటు మండలంలోని వంకేశ్వరంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో తల్లిపాల ప్రాధాన్యంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారులు రాజ్‌కుమార్, కిరణ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు సునీత, విజయమణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రూ.లక్ష రుణమాఫీ చేయాలి



మాట్లాడుతున్న జాన్‌వెస్లీ

అచ్చంపేట రూరల్: బ్యాంకుల్లో రుణాలు తీసుకున్న రైతులకు రూ.లక్ష రుణమాఫీ చేస్తామని చెప్పిన సీఎం కేసీఆర్ మాటలు ఏమయ్యాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జాన్‌వెస్లీ అన్నారు. మంగళవారం అచ్చంపేటలో సీపీఎం జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాన్‌వెస్లీ మాట్లాడారు. గతంలో ఎన్నికల హామీలను బీఆర్ఎస్ ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. రైతులకు ఇచ్చిన హామీలు నీటి మూటలయ్యాయన్నారు. రాష్ట్రంలో భారీ వర్షాలతో రైతులు నష్టపోయారని, ఈ సందర్భంలోనైనా రుణమాఫీ చేయాలన్నారు. ప్రధాని నరేంద్రమోదీ మాత్రం రైతులకు అందించే ఎరువుల ధరలను విపరీతంగా పెంచారన్నారు. రైతుల నడ్డి విరుస్తున్నారన్నారు.

గడప గడపకు కమలం

కొల్లాపూర్ రూరల్: మండలంలోని మాచినేనిపల్లిలో మంగళవారం గడప గడపకు కమలం కార్యక్రమం నిర్వహించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్లేని సుధాకర్ రావును ఆదరించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సాయికృష్ణ గౌడ్, తదితర నాయకులు ఉన్నారు.

క్రికెట్ కిట్ వితరణ



లింగాల: మండలంలోని అప్పాయపల్లికి చెందిన క్రీడాకారులకు మంగళవారం బీజేపీ మండల అధ్యక్షుడు సలేశ్వరం క్రికెట్ కిట్‌ను పంపిణీ చేశారు. యువత క్రీడలతో పాటు సామాజిక కార్యక్రమాలలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో శివాజీ, ఎండీ జహంగీర్, ప్రసాద్, సాగర్‌రావు, రాజేశ్వర్ రావు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యంతోనే భూ కబ్జాలు

అచ్చంపేట రూరల్: అధికారుల నిర్లక్ష్యంతోనే పట్టణంలో భూ కబ్జాలు పెరుగుతున్నాయని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దేవని సతీష్ మాదిగ ఆరోపించారు. మంగళవారం ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ గోపిరాం, తహసీల్దార్ కృష్ణయ్యను కలిసి భూకబ్జాలను వివరించారు. పట్టణంలోని 9వ వార్డులో సర్వే నెంబర్ 293లో డొంక రోడ్డును ఆక్రమించిన వారిపై వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బాలాజీ, మంగ్యానాయక్ పాల్గొన్నారు.

అందుబాటులో హోమియోపతి మందులు



ఉప్పునుంతల: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హోమియోపతి మందులు అందుబాటులో ఉన్నాయని వైద్యాధికారి శివలీల అన్నారు. మంగళవారం పీహెచ్‌సీలో రోగులకు పరీక్షించి హోమియోపతి మందులను పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధులతోపాటు దీర్ఘకాలిక వ్యాధులకు హోమియోపతి మందులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో డా.స్వప్న, ఫార్మసిస్టు శ్రీనివాసులు, ల్యాబ్ టెక్నీషియన్ మల్లేష్, ఆయుష్ విభాగం అసిస్టెంట్లు తాంద్ర తిర్పతయ్య, నజీర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రొజెక్టర్ వితరణ



కోడేరు: మండల కేంద్రానికి చెందిన బోయినపల్లి పవన్‌కుమార్‌రావు మంగళవారం ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు స్క్రీన్, ప్రొజెక్టర్ వితరణ చేశారు. అనంతరం దాతను ప్రిన్సిపాల్ శేఖర్ సన్మానించారు. కార్యక్రమంలో ఖాజ, ప్రవీణ్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలని ర్యాలీ

కందనూలు: మణిపూర్‌లో జరుగుతున్న హింస, దమనకాండకు పాల్పడ్డ హంతకముఠాలపై చర్యలు తీసుకోవడంతో పాటు, శాంతిని నెలకొల్పేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ జిల్లా పాస్టర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రైస్తవులు కలెక్టరేట్ అధికారులకు వినతి అందజేశారు. అంతకు ముందు జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ మీదుగా, నూతన కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ జాన్ బుచ్చయ్య మాట్లాడారు. మణిపూర్‌లో జరిగిన సంఘటన దేశ సమగ్రతకు మచ్చలాంటిదని, బలహీన వర్గాల వారిని, గిరిజనులను, అమాయక ప్రజల్ని హింసించడం అమానవీయమని అన్నారు. స్త్రీలను నగ్నంగా ఊరేగించి, అత్యాచారం చేయడం దేశానికే అవమానకరమన్నారు. కార్యక్రమంలో ఐక్య క్రైస్తవ సమాజం నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

వరద బాధితుల కోసం విరాళాల సేకరణ



చారకొండ: ఇటీవల కురిసిన వర్షాలతో ములుగు జిల్లా వరదలో చిక్కుకొని నష్టపోయిన బాధితులకు అండగా ఉండేందుకు డీసీసీ అధ్యక్షుడు వంశీకృష్ణ పిలుపు మేరకు మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు విరాళాలు సేకరించారు. ఇంటింటికి, దుకాణాలకు వెళ్లి బియ్యం, పప్పు, ఉల్లిపాయలు, నూనె కూరగాయలను సేకరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాల్‌రాం గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గణేష్, యువకులు ఉన్నారు.

లింగాల: ములుగు, వరంగల్ జిల్లా వరద బాధితులకు తమ వంతుగా చేయూతనిచ్చేందుకు మంగళవారం యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్‌రాథోడ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మండల కేంద్రంలో నిత్యావసర సరుకులు సేకరించారు. షఫీ, రాజలయ్య, శ్రీశైలం, దస్తగిరి, నిరంజన్, పాండు, అశోక్, ఇందిరమ్మ, భాగ్యాబాయ్ పాల్గొన్నారు.

గడప గడపకు కాంగ్రెస్

మన్ననూర్: అమ్రాబాద్ మండలంలోని మన్ననూర్, వెంకటేశ్వర్ల బావి, తుర్కపల్లి గ్రామాల్లో హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా మంగళవారం గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్రాబాద్ జెడ్పీటీసీ డాక్టర్ అనురాధ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ హయాంలో చేసిన అభివృద్ధిని వివరించారు. రూ. 2 లక్షల రైతు రుణమాఫీ, రూ. 500 కే సిలిండర్, రూ. 5లక్షలతో ఇందిరమ్మ ఇల్లు ఇస్తామన్నారు. ఎంపీటీసీ బాలమ్మ, మహిళా నాయకులు సంబు శోభ, సుజాత, చిట్టెమ్మ, అలివేల తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.